

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 7, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :18 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00



## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

- నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా
- 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

వార్త 2లో

# కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్ఏ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సి యోస్ ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది.ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకి స్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.



వార్త 2లో

### ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ

## ఇంటెలిజెన్స్ చీఫ్ హతం



ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్( ంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్ లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి.

వార్త 2లో



2

## రాష్ట్రపతి భవన్‌కు చేరిన.. అమరావతి చటబద్ధత బిల్లు..

### బంజారా నాయకులతో కల్వకుంట్ల

## కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.



వార్త 2లో



2

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు

### మావోయిస్ట్ పార్టీ కీలక నేత

## సోది కేశాలు లొంగుబాటు

2



## టెహ్రాన్ పై అమెరికా దాడి: 13 మంది మృతి

**టెహ్రాన్:**

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేస్తోంది. టెహ్రాన్‌లోని జనావాసాలపై క్షిపణి దాడులు చేయడంతో 13 మంది చనిపోయమారు. మృతులలో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. టెహ్రాన్‌లోని షరీఫ్ యూనివర్సిటీపైనా దాడులు చేశారు. యుద్ధ కారణంగా విద్యార్థులకు ఆన్ లైన్ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు. మృతులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. ఇరాన్ పై అమెరికా భీకర దాడులు చేయడంతో సహజవాయువు సరఫరా చేసే పైప్ లైన్లు ధ్వంసమయ్యాయి. హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. 48 గంటల్లో హోర్మూజ్ జలసంధి తెరవకపోతే ఇరాన్ లో విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై భీకర దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించిన విషయం విధితమే. కువైట్ పై ఇరాన్ డ్రోన్లతో దాడి చేయడంతో విద్యుత్ కేంద్రం, షువైక్ చమురు సెక్టార్, పెట్రో కెమికల్ స్థావరం పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే.

### రేవంత్ ప్రభుత్వం అంతా

## భూముల చుట్టూ తిరుగుతుంది: హరీష్ రావు

2 లో..

లక్షలాది మంది రైతుల భవిష్యత్తు మార్కెట్ పై ఆధారపడి ఉందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మార్కెట్ భూసేకరణ కోసం మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని అన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ ను హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, నేతలు సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హయాంలోనే నోటిఫై చేశామని తెలియజేశారు.



# పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

### నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000
### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
### ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా
### 6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు
### కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

**లాస్‌పేట్: న్యూస్‌వార్ ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు. అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవ హారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహు ల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్ఏ

**ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ (ఊహాజనితం) ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది. ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది.



# ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ హతం

**టెహ్రాన్: న్యూస్‌వార్ ప్రతినిధి**

ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్( ంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్-జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు.

### 25 మంది మృతి

ఇజ్రాయెల్-అమెరికా సోమవారంనాడు జరిపిన భారీ దాడుల్లో 25 మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యులను అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు.

# రాష్ట్రపతి భవన్‌కు చేరిన.. అమరావతి చటబద్ధత బిల్లు..

**హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. అమరావతి చట్టబద్ధతపై పార్లమెంట్‌లో అత్యంత కీలకమైన ఘట్టం ముగిసింది. లోక్ సభ, రాజ్య సభలో సుమారు ఐదు గంటల పాటు ఈ బిల్లుపై చర్చ జరిగింది. వివిధ పార్టీల సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా.. కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రాధాన్యాన్ని వివరించింది. చర్చ అనంతరం ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్,**

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో నిందితుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై సోమవారం ఉప్పరపల్లి కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును మంగళవారానికి కోర్టు వాయిదా వేసింది. సోమవారం ఉప్పరపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులో ముగ్గురు నిందితులు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు. ఈ డ్రగ్స్ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఈ నిందితులను మరో 5 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. మరోవైపు పోలీసుల కస్టడీకి పూర్తిగా సహకరించారని.. వారికి బెయిల్ మంజూరు చేయాలని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇప్పటికే నిందితులను రెండు సార్లు పోలీసులు కస్టడీకి తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల మరోసారి కస్టడీకి అవసరం లేదని కోర్టుకు తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న ఉప్పరపల్లి కోర్టు.. తీర్పును రేపటికి వాయిదా వేసింది.

# బంజారా నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

**హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి**

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# మావోయిస్ట్ పార్టీ కీలక నేత సోది కేశాలు లొంగుబాటు

**హైదరాబాద్,**

మావోయిస్టు పార్టీ కీలక నేత పీఎల్‌జీఏ డిప్యూటీ కమాండర్ సోది కేశాలు అలియాస్ మల్లా లొంగిపోయారు. ఆదివారం మల్లాతో పాటు 30 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొం గిపోయారు. ఏకే 47తో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. ఈ లొంగుబాటును అధికారులు అతి త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.


### డెడ్‌లైన్ ముగిసింది..

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మావోయిస్టులకు విధించిన డెడ్‌లైన్ మార్చి 31వ తేదీతో ముగిసింది. అమిత్‌షా వార్నింగ్ నేపథ్యంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏపీ, తెలంగాణలకు చెందిన ఎంతో మంది కీలక నేతలు ఉన్నారు. ఇకపై ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని వారు చెప్పారు. జీవితాంతం ప్రజా ఉద్యమాలకే అంకితమని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ సంగ్రామ్ అన్నారు. గతంలో లాగా మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్ళే ఆలోచన లేదని, ప్రజా సమస్యల సాధన కోసమే తన జీవితం అంకితమన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ఆగిన విమానం

**హైదరాబాద్:**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై విమానం ఆగింది. రాయపూర్ వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా రన్‌వేపై నిలిచిపోయింది. దీంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కావాల్సిన 2 విమానాలు గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. టేక్ ఆఫ్ కావాల్సిన మరో మూడు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.



# రేవంత్ ప్రభుత్వం అంతా భూముల చుట్టూ తిరుగుతుంది: హరీష్ రావు

**హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి**

లక్షలాది మంది రైతుల భవిష్యత్తు మార్కెట్ పై ఆధారపడి ఉందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మార్కెట్ భూసేకరణ కోసం మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని అన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ ను హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, నేతలు సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఫ్రూట్ మార్కెట్ కట్టాలని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని, మార్కెట్ స్థలాన్ని బిఆర్ఎస్ హయాంలోనే నోటిఫై చేశామని తెలియజేశారు. మార్కెట్ నిర్మాణం కోసం రూ.350 కోట్ల నిధులు బ్యాంక్ ఎకౌంట్లో వేశామని, విదేశాల్లో అధ్యయనం చేసి మార్కెట్ కోసం అద్భుతమైన డిజైన్ ప్లాన్ చేశామని అన్నారు. రూ.1000 కోట్ల అంచనాలతో డిపిఆర్ రూపొందించామని హరీష్ రావు పేర్కొన్నారు. మార్కెట్ కడితే ఎంతో మంది రైతులు బాగుపడతారని, సిఎం రేవంత్ రెడ్డి దిల్ భూములలో మార్కెట్ కేటాయిస్తా అంటున్నారని మండిపడ్డారు. దిల్ భూములలో ఎపికి వాటా ఉందని కోర్టు లో కేసు వేశారని, దిల్ భూముల పేరు చెప్పి ఇక్కడ భూమి కొట్టేయాలని కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టుల్లో ఉన్నభూమి వచ్చేదెప్పుడు మార్కెట్ కట్టేదెప్పుడని ప్రశ్నించారు. ప్రాసెసింగ్ యూనిట్ కోసం కావాలంటే దిల్ భూములు కేటాయించాలని, అంతర్జాతీయ స్థాయలో కోహెడలో మార్కెట్ నిర్మించాల్సిందేనని అన్నారు. మార్కెట్ యార్డ్ భూములపై కూడా రేవంత్ కన్నుపడిందని, మార్కెట్ కోసం స్థలాన్ని నోటిఫై చేసి నిధులు కూడా కేటాయించామని అన్నారు. రేవంత్ కు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఇక్కడే మార్కెట్ నిర్మించి ఇవ్వాలని సూచించారు. దళారుల కోసం రేవంత్ ఆరాటపడితే బిఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. లక్షలాది రైతుల భవిష్యత్ కోసం బిఆర్ఎస్ పోరాడుతుందని, రేవంత్ ప్రభుత్వం అంతా భూముల చుట్టూ తిరుగుతుందని అన్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారని, భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టి రైతుల ఉసురు తీస్తున్నారని, దేవుడు పేరు చెప్పి కూడా భూములు కబ్జా చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోహెడలో మార్కెట్ కోసం పోరాడాలని హరీష్ రావు కోరారు.

# ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడికి జీవిత ఖైదు

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి కుమారుడు అమిత్ జోగికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 21 ఏళ్ల నాటి రామావతార్ జగ్గీ హత్య కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన నిర్దోషి తీర్పును కొట్టివేస్తూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. అయితే, హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అమిత్ జోగి సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2003 జూన్ 4న రాయ్‌పూర్‌లో ఎన్సీపీ నేత రామావతార్ జగ్గీ హత్యకు గురయ్యారు. అప్పట్లో అమిత్ జోగి తండ్రి అజిత్ జోగి ముఖ్యమంత్రిగా ఉన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య, రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ కేసులో 2007లో ట్రయల్ కోర్టు, సాక్ష్యాలు సరిగా లేవంటూ అమిత్ జోగిని నిర్దోషిగా విడుదల చేసింది. దీనిపై సీబీఐ పట్టువదలకుండా న్యాయపోరాటం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసును పునర్విచారించిన హైకోర్టు, మార్చి 2న అమిత్ జోగిని దోషిగా తేల్చింది. "ఈ హత్య కుట్రకు అమిత్ జోగినే సూత్రధారి. అప్పటి ముఖ్యమంత్రి కుమారుడిగా ఆయన తన హోదాను ఉపయోగించుకున్నారు" అని హైకోర్టు తన తీర్పులో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ట్రయల్ కోర్టు



తీర్పు చట్టవిరుద్ధమని, వాస్తవాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో అమిత్ జోగి సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఏప్రిల్ 20లోగా అప్పీల్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది. అన్ని అంశాలను కలిపి విచారించి తుది తీర్పు ఇస్తామని పేర్కొంది. దీంతో ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

## పాషాణ హృదయాలపై 'పెంబి' ఆదివాసీల గర్జన

తెలంగాణ మ్యాప్‌లో ప్రస్తుత నిర్మల్ జిల్లాలోని 'పెంబి' ఒక చిన్న మండలం కావచ్చు, కానీ అక్కడ నివసించే గిరిజనుల పోరాట చరిత్ర హిమాలయమంత సాంద్రత కలిగినదిగానే చూడక తప్పదు. నిర్లక్ష్యానికి గురైన ఒక జాతి, తమ అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం పాలకుల కోటల పునాదులను కదిలించే ఒక 'ప్రజా ఉద్యమం' సాగించిన చరిత్రక ఆనవాళ్లతో తమ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని ప్రస్తుతం నినదిస్తున్నారు. నాడు కొమురం భీమ్ సాగించిన జల్ జంగిల్ జమీన్ పోరాటం నేటికీ పెంబి అడవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉందనట్లుగా ప్రస్తుత పరిస్థితి తెలుపుతున్నది. అభివృద్ధి అంటే హైవేలు, ఐటి టవర్లు, కాంక్రీట్ కట్టడాలు అని భావించే వారికి, పెంబిలోని దోత్తివాగు, కడం వాగులు ఒక చేదు నిజాన్ని గుర్తు చేస్తున్నాయి. వర్షాకాలం వస్తే ఈ మండలంలోని పలు ఆవాస గూడేలు ఒక 'బహిరంగ జైలు'గా మారుతోందనటమే ఇందుకు సాక్ష్యం. 'పెంబి' మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా 3 గ్రామపంచాయతీల పరిధిలోని 16 ఆవాస గ్రామాల పరిస్థితి అగమ్యగోచరమే.

ఆదివాసీ ఆవాస గ్రామాలు (గోండు కోలం నాయకపోడు) వర్షకాలంలో ఎక్కడికక్కడ స్తంభించిపోవడం తప్ప మరోమార్గం లేని పరిస్థితి. దొందారి గ్రామపంచాయతీ పరిధిలోని చాకీరేవు గూడెంలో సుమారు 30 కుటుంబాలు ఉండగా ఒకటే బోరింగ్ ఉంది. ఈ లెక్కన కనీసం సరిపడ తాగునీటి వసతి కూడా లేదనేది అర్థం చేసుకోవాల్సిన అంశం. పక్కనే ఉన్న వాగులో అన్నీ రకాల నీటి సౌకర్యం తీర్చుకోవాల్సిందే. కరెంట్ ఉండదు. ఈ గూడెంలో ఫోన్ సిగ్నల్ ఉండదు. ఆ మండలంలో ఆదివాసీ ఆవాసాలకు, గూడెలకు వంతెనల నిర్మాణం లేకపోవడం వల్ల కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే ఆగడం లేదు. అక్కడ ఒక తరం విద్యకు, మెరుగైన వైద్యానికి దూరమవుతోందని గ్రహించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్ లేకపోవడం, అంగన్‌వాడీ పోస్టులు కూడా భర్తీ కాకుండా ఖాళీగా ఉండటం అంటే పెంబి మండలంలో పుట్టబోయే తరాన్ని పౌష్టికాహార లోపానికి, మరణానికి దగ్గర చేయడమే అవుతుంది. పసుపుల, మందపెల్లి, రాజురా వంతెనలు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటం అనేది ఇంజనీరింగ్ లోపం కాదు, అది ప్రభుత్వ ప్రభుత్వాధికారుల నిర్లక్ష్య లోపం అనడంలో తప్పేమీ లేదేమో..! ముందే చెప్పినట్లుగా అభివృద్ధి అంటే కేవలం కాంక్రీటు కట్టడాలు మాత్రమే కాదు. అడవి బిడ్డల కన్నీళ్లు కూడా తుడవడమని పాలకులు ఎప్పుడు గుర్తిస్తారు? అభివృద్ధి నినాదాలు ఆకాశాన్ని తాకుతున్నా పెంబి గడ్డపై ఆదివాసీల జీవితాలు మాత్రం ఇంకా వాగుల మధ్య, అడవి కంచెల మధ్య బందీ అయి ఉన్నాయంటే ఎలా అర్థం చేసుకోవాలి? ఇలాంటి పరిస్థితిలో తాజాగా సిపిఎం పార్టీ నేతృత్వంలో (మార్చి 21, 2026న) యాపలగూడ నుంచి ప్రారంభమైన పాదయాత్రను పెంబి గిరిజనులు ప్రారంభించారు. దీనికి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవీందర్, నిర్మల్ జిల్లా కార్యదర్శి గౌతం కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు సురేష్, స్థానిక నాయకులు శంభు, నిర్మలాభాయ్, ధర్మరాజు, పగ్గ తదితరులు నాయకత్వం వహిస్తున్నారు. పెంబి మండల అభివృద్ధిని కాంక్షిస్తూ తలపెట్టిన ఈ పాదయాత్రను రాజకీయ అభిప్రాయాలకు అతీతంగా స్వాగతించాలి. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ఒక రకంగా ఇది పెంబి గిరిజన గుండె రగిలించిన నిప్పుకణికగా భావించాల్సి వస్తున్నది. ఎందుకంటే దోత్తివాగు, కడం వాగులు నేటికీ ఆదివాసీలకు శాపంగా మారాయి. మరోవైపు అత్యవసర వైద్యం అందక గర్భిణులు, రోగులు వాగుల ఒడ్డునే ప్రాణాలు వదిలేస్తున్న సందర్భాలు ఉన్నాయని ఆ ప్రాంతవాసులు ఆవేదన చెందుతున్నారు. ఈ స్థితిని చూసి పాలకులు, ప్రభుత్వాధికారుల గుండె కరగకపోవడం శోచనీయమే అవుతుంది. మరోవైపు పసుపుల, మందపెల్లి, రాజురా వంతెనల నిర్మాణం దశాబ్దాలుగా ఎందుకు అసంపూర్తిగా ఉందో సమాధానం చెప్పే నాథుడే లేడు. ఇంకోవైపు పోడు భూములే గిరిజనుడి జీవనాధారం. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పట్టాలు ఇవ్వకుండా అటవీ శాఖ అడ్డంకులు సృష్టించడం అన్యాయమే అవుతుంది. 'అడవి మాది.. అడవిలో పుట్టిన చెట్టు, పుట్ట మావి.. కానీ మా భూమి మాది కాదా..?' అని పెంబి ప్రాంత గిరిజనులు పడుతున్న ఆవేదన నేడు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఒకరకంగా 'అడవిని నమ్ముకున్న వాడికి అడవిపై హక్కు లేకపోవడం' ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం. పోడు భూములకు హక్కు పట్టాలు ఇవ్వకపోవడం ద్వారా ప్రభుత్వం గిరిజనులను వారి సొంత గడ్డపైనే 'ఆక్రమణదారులు'గా



చిత్రీకరిస్తోంది. అడవి అంటే చెట్లు మాత్రమే కాదు, ఆ చెట్ల నీడన బతికే మనుషులు కూడా అని ఈ వ్యవస్థ గుర్తించకపోవటం దురదృష్టకరమైన అంశం. ఇలాంటి అనేక సమస్యలన్నీ పెంబి మండలాన్ని వెనుకబాటుతనానికి సాక్ష్యంగా నిలుపుతున్నది. ఈ పరిస్థితుల్లో సిరిచల్మా నుంచి పులగంపండ్రి వరకు రహదారులు పడాలన్నా, ప్రతి గిరిజనుడికి పట్టా అందాలన్నా, కరెంటు వెలుగులు వికసించాలన్నా ఐక్యతతోనే సాధ్యం. ఆ ఐక్యతను చాటిచెప్పాల్సిన అవసరం ఉంది.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

### చకచకా పనులు సాగి తీరాల్సిందే

### అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం

### అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే

### నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి,**

రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు



సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

### సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**పల్నాడు,**

దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

### షెడ్యూల్ ప్రకారం వంటకాలు

### పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

**మచిలీపట్నం,**

మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్గి÷డ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చామలపల్లిలో ఘనంగా భాజపా ఆవిర్భావ వేడుకలు



**న్యూస్ వార్ చండూర్:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని చామలపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా గ్రామ కూడలిలో భాజపా నాయకుడు గ్రామ సర్పంచ్ అయిన ముదిగొండ ఆంజనేయులు,పార్టీ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ఈనాడు గ్రామాలల్లో చేపడుతున్న అనేక అభివృద్ధి పనులు అన్నికూడ కేంద్రప్రభుత్వ నిధుల తోటే నిర్వహించబడుతున్నాయని, గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నేడు గ్రామాల్లో సైతం భాజపా ఒక బలియమైన శక్తిగా ఏర్పడి పాలించే వ్యవస్థగా ప్రశ్నించే వ్యవస్థగా రూపుదిద్దుకుందని అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**న్యూస్ వార్ చౌటుప్పల్ :**

లక్కారం క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి సాయిలు, బద్రి గాలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల సాయిలు మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఓబిసి అధ్యక్షులు ఆవుల యేసు ఉడుగు రమేష్, కళ్లెం దయాకర్ రెడ్డి బండమీద వెంకటేష్ రావుల స్వామి, ఉదరి నరసింహ దొనకొండ కృష్ణ మదన్ గోపాల్, యూసఫ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్నె శివారెడ్డి, వీరమల్ల సత్తయ్య సుర్కంటి చిన్న వెంకటరెడ్డి ఊదరి యాదయ్య మారుపాక ప్రభాకర్ గౌడ్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రెటరికి వినతి పత్రం అందజేసిన మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరిత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవునికి ఆలయం నిర్మించడం, అలాగే వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 6 వరకు జరుగు గోదావరి నది పుష్కరాల కు గోదావరి తీరంలో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ వేల్పుల సరిత రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ వినతిపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సంబంధిత సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఆదేశాలు జారీ చేశారు.

# యూనియన్ బ్యాంకుకు నూతన భవనం మంజూరు చెయ్యాలి

మహాదేవపూర్ మండలం ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వరంలో యూనియన్ బ్యాంకు చాల పురాతనమైన భవనంలో ఉందని,అందులో బ్యాంకు సామాగ్రిని ఉంచనికి సరియైన స్థలం లేక కస్టమర్లకి,ఆలయంకు వచ్చు భక్తులకు బ్యాంకు సేవలందించుటకు తీవ్ర ఇబ్బంది అవుతుందని ఇట్టి సమస్య ద్రుష్ట్యా యూనియన్ బ్యాంకు కొరకు నూతన భవనాన్ని మంజూరు చేసి సమస్యని పరిస్కారం చెయ్యాలని సోమవారం కాళేశ్వరంలో దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు యూనియన్ బ్యాంకు మేనేజర్ నవీన్ వినతిపత్రాన్ని అందచేసి కోరారు.

# ప్రజావాణికి 80 దరఖాస్తులు

**-పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు.కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డిఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు.అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు సమూచిత స్థానం

**రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి**

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, చైర్ పర్సన్ నివేధిత లక్షాది**

**సూర్యాపేట,**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు సమూచిత స్థానం లభిస్తుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేధిత లక్షాదిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో 10వ వార్డు కుప్పిరెడ్డిగూడెం, రాంకోటితండాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు వెక్కంటి శేఖర్ రెడ్డి,



కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్, వెక్కంటి వెంకట్ రెడ్డి, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, కనుకు రేణుక, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మందాడి వెంకట్ రెడ్డి, నరేందర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**సూర్యాపేట**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,